## 25

# విశ్వాసం ద్వారా విజయము

## (11:30-40)

హెబ్రీ పత్రిక ఎవరినుద్దేశించి వ్రాయబడిందో ఆ క్రైస్తవులకు నిరాశ, అసమానత, విశ్వాస భ్రష్టత్వంవలన ప్రమాదం వంటి అనేక సమస్యలున్నాయి. వారికున్న సమస్యలకు కలుగు సరియైన సమాధానం విశ్వాసం, హెబ్రీయులకు 11 అధ్యాయంలో వివరించబడిన *విశ్వాసం* అని వారు గ్రహించాలి. ఈ పాఠం 30వ వచనం నుండి ప్రారంభమవుతుంది. "విశ్వాసం ద్వారా విజయం" అని ఈ పాఠమును నేను పిలుస్తున్నాను. ఈ గ్రంథం ముగింపునకు ఈ వాక్య భాగం ఎలా శిఖరాగ్రమునకు చేరుకున్నదో మీరు గమనించండి.

### ... విశ్వాస వీరులు ... (11:30, 31)

**యెరికో గోడలు (11:30)**

*విశ్వాసం* యొక్క మరి రెండు ఉదాహరణలను మనం ఇక్కడ చూస్తున్నాము. మొదటిది, యెరికో గోడలు కూలి పోయిన విధము. 30వ వచనంలోని ప్రతి పదం కూడ యూదులకు తమ దేశపు సర్వోత్తపు చరిత్రను గుర్తుకు తెస్తుంది. ఆ పట్టణమును స్వాధీనపర్చుకోవడంలో దేవుని మార్గదర్శకాలు విశ్వాసపు అభ్యాసమును సూచిస్తున్నాయి (యెహోషువ 6:2-5).

**రాహాబు (11:31)**

రెండవ ఉదాహరణ, రాహాబును గురించినది (యెహోషువ 2:9-11 చూడు). ఈ ఉదాహరణ అసాధారణమైనదిగా కనిపిస్తుంది: రాహాబు ఒక స్త్రీ[1] ... *అన్యస్త్రీ* ... *భక్తిహీనురాలైన అన్య* స్త్రీ. ఆమె ఎందుకు ఇక్కడ ప్రస్తావించబడింది? ఎందుకంటే, విశ్వాసం ద్వారా ఆమె విజయం పొందింది (యెహోషువ 2:4-21ను గమనించు). ఆమె నాశనం మీద విజయం సాధించింది (యెహోషువ 6:22-25). అన్నిటికంటే ముఖ్యముగా, ఆమె తన అన్య నేపథ్యం మీద విజయం పొందింది (మత్తయి 1:5 చూడు).

### ... ఎవరు విజయం పొందారు ... (11:32-36)

**విశ్వాసమును గురించి ఇతర ఉదాహరణలు (11:32, 35, 36)**

*విజయం సాధించిన ఇతర వీరులను* గురించి క్లుప్తంగా 32వ వచనం చెప్తుంది. వీరందరూ విశ్వాసం ద్వారానే విజయం పొందారు.

గిద్యోను: దేవుని ప్రణాళిక యందలి విశ్వాసం ద్వారా మూడు వందల మంది ఇశ్రాయేలు సైనికులు మిద్యానీయులను తరిమికొట్టారు (న్యాయాధిపతులు 7).

బారాకు: ఇశ్రాయేలు దేవుని యందు విశ్వాసముంచుటద్వారా అష్షూరీయులు ఓట

మిచెందారు (న్యాయాధిపతులు 4).

సమ్సోను (న్యాయాధిపతులు 13-16): దేవునియందలి తన విశ్వాసం ద్వారా ఫిలిష్తీయుల విషయంలో పరాక్రమవంతుడయ్యాడు.

యెఫ్తా: దేవుని ప్రజల నిమిత్తం అమ్మోనీయుల మీద ఘన విజయాన్ని సాధించాడు (న్యాయాధిపతులు 11).

దావీదు: అతడు పరిపూర్ణుడు గాకపోయినా, విశ్వాస వీరుడు (కీర్తనలు 23 చూడు).

సమూయేలు (1 సమూయేలు): పాత నిబంధనలోని ఘనులలో, విశ్వాస వీరులలో ఇతడు ఒకడు.

ప్రవక్తలు: యెషయా, దానియేలు, యిర్మీయా, జెకర్యా, ఏలీయా మరియు ఎలీషాల గురించి ఆలోచించండి.

ముగింపులో, ఈ అధ్యాయం "మరికొందరు" (35, 36 వచనాలు) గురించి చెప్తుంది.[2] వీరులు అవసరమే, అయితే మీ దృష్టిలో వీరులు ఎవరు?

**విజయమునకు ఉదాహరణలు (11:33-35ఎ)**

తరువాతదిగా, విశ్వాసం ద్వారా సాధించబడిన విజయాలను గురించి మనం చూస్తున్నాము.

"వారు విశ్వాసముద్వారా రాజ్యములను జయించిరి": దావీదు ఫిలిష్తీయులను జయించాడు; గిద్యోను మిద్యానీయులను జయించాడు.

"నీతికార్యములను జరిగించిరి": వారు సరియైన దానిని జరిగించారు. అలాగే చెప్పబడిన వారిలో కొందరు నీతియుక్త న్యాయాధిపతులుగా పేరుగాంచారు.

"వాగ్దానములను పొందిరి": దావీదునకు మెస్సీయాను గూర్చిన వాగ్దానం చేయబడింది (2 సమూయేలు 7:12-16). మరియు ఎన్నో దేవుని వాగ్దానముల నెరవేర్పును దానియేలు చూశాడు (యిర్మీయా ప్రవచించిన డెబ్బదియేళ్ళ చెర ముగింపు వంటివి).

"సింహముల నోళ్ళను మూసిరి": దావీదు, సమ్సోనులు సింహములను చంపారు. ప్రత్యేకంగా దానియేలు గురించి యోచించండి (దానియేలు 6:23 చూడు).

"అగ్ని బలమును చల్లార్చిరి": మండుచున్న అగ్ని దెబ్బను ముగ్గరు హెబ్రీయులు తప్పించుకున్నారు (దానియేలు 3).

"ఖడ్గధారను తప్పించుకొనిరి": దావీదు సౌలు ఖడ్గమునుండి తప్పించుకున్నాడు. ఏలీయా ఆహాబు ఖడ్గమునుండి తప్పించుకున్నాడు.

"బలహీనులుగా ఉండి బలపరచబడిరి": గొల్యాతును జయించినప్పుడు దావీదు గొఱ్ఱెలను కాచే బాలుడుగానున్నాడు; తన తండ్రి ఇంటివారిలో గిద్యోను కనిష్ఠుడు (న్యాయాధిపతులు 6:15).

"యుద్ధములో పరాక్రమశాలులైరి. అన్యుల సేనలను పారదోలిరి": పైన చెప్పబడినవారిలో అనేక మంది గొప్ప విజయం పొందారు.

"స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానము వలన మరల పొందిరి": సారెపతు విధవరాలు మరియు షూనేమీయురాలిని గురించి మనకు తెలుసు.

"క్రైస్తవ్యం అంటే విజయం తరువాత విజయం ఉంటుందని మీకు తెలుసు. కానీ మాకు

మునుపటి కంటెను ఒకదాని తరువాత ఒకటి సమస్యలు వస్తూనే ఉన్నాయి” అని ఆనాటి యూదా క్రైస్తవులు అని యుండవచ్చును. ఆగండి! ఈ చర్చలో తరువాతదిగా మరో ముఖ్య విషయమునకు వస్తున్నాము.

## “... వ్యతిరేక పరిస్థితులలోను ...” (11:35బి–39ఎ)

**వ్యతిరేకత**

“విజయం” అంటే సమస్యలు లేకపోవడం కాదన్న విషయం 35 నుండి 38 వచనాల్లో స్పష్టమవుతుంది. *సమస్యలలోనూ వ్యతిరేక పరిస్థితులలోనూ విశ్వాస వీరులు విజయం సాధించారని* హెబ్రీ గ్రంథకర్త స్పష్టం చేస్తున్నాడు.

కొంతమంది మరణంనుండి తిరిగి లేచారు (35ఎ వ.), కానీ హెబ్రీయులకు 11లో ఉన్నవారు కాదు. వీరిలోకొందరు. “విడుదల పొందనొల్లక యాతనపెట్టబడిరి” (35 వ.); వారి విశ్వాసమును త్యజిస్తే వారు విడుదల చేయబడేవారు. కానీ ఒకరు దేవునికి నమ్మకస్తులైయుంటే, అదే విజయం. వారు “మరిశ్రేష్ఠమైన పునరుత్థానముపొందగోరి” (35సి వ.) నమ్మకస్తులుగా సాగిపోయారు.

“మరికొందరు తిరస్కారములను కొరడాదెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి” (36 వ.); యిర్మీయా ఇందుకు మంచి ఉదాహరణ. “వారు రాళ్లతో కొట్ట బడిరి” (37ఎ వ.), జెకర్యా విషయంలో దీన్ని చూస్తాము. “రంపముతో కోయబడిరి” (37బి వ.) పారంపర్యం ప్రకారం, యెషయా ఒక దుంగలో కుక్కబడి రెండుగా కోయబడ్డాడు. “వారు శోధింపబడి” (37సి వ.) తమ జీవితములో శ్రమలను పొందారు. ఎంతోమంది “ఖడ్గముతో చంపబడ్డారు” (37 వ.); “కొంతమంది ఖడ్గధారను తప్పించుకున్నారు” (34డి వ.). కొంతమంది “దరిద్రులై శ్రమపడి హింసపొందుచున్నారు” (38ఇ వ.). “కొంతమంది తిరుగులాడుచు సంచరిస్తున్నారు” (38బి వ.). ఇటువంటి వీరులందరికి “ఈ లోకము యోగ్యమైనది కాదు” (38ఎ వ.)!

**విజయం!**

ఇటువంటి వీరులందరు విజయం పొందినవారా? అవును! “వీరందరు తమ విశ్వాసం ద్వారా సాక్ష్యము పొందారు” అని 39 వచనంలో చదువుతున్నాం. వారు *దేవుని చేత సాక్ష్యము* పొందారు. ఇంతకంటే గొప్ప విజయం మరొకటి ఉండదు!

## మనం, కూడా ... (11:39బి, 40)

ఇప్పుడు గ్రంథకర్త ఇక్కడ అన్వయింపును ఇస్తున్నాడు. తన పాఠకులు కూడ విశ్వాస వీరులు కాగలరని, విపత్కర పరిస్థితులలోనూ విశ్వాసంలో నుండగలరని గ్రంథకర్త తన పాఠకులను ఆశిస్తున్నాడు. దాన్ని మరింత వ్యక్తిగతంగా అన్వయించాలంటే, ఇలా చెప్పవచ్చు: విపత్కర పరిస్థితులలోనూ విశ్వాసంతో నుండి విజయం సాధించే విశ్వాస వీరులుగా *మనం కూడ* ఉండగలం. ఎలా, ఎందుకు?

(1) ఎందుకంటే, వాగ్దానం చేయబడినది మనం పొందుకున్నాము. పాత నిబంధనలోని

“విశ్వాసవీరులు వాగ్దాన ఫలము అనుభవించలేదు” (39బి వ.); మెస్సీయాయైన యేసు క్రీస్తు ఆగమనమును వారు చూడలేదు. అయితే యూదా క్రైస్తవులు ఆయన ఉపదేశమును అందుకున్నారు – మనమూ పొందుకొనియున్నాము.

(2) ఎందుకంటే, మనకు “మరి శ్రేష్ఠమైనది యుంది” (40 వ.). హెబ్రీ గ్రంథంలో కనబడే శ్రేష్ఠమైన బల్యర్పణ, శ్రేష్ఠమైన నిరీక్షణ, శ్రేష్ఠమైన విషయాలు ఎన్నో మన క్రైస్తవ్యంలో ఉన్నాయి.

(3) ఎందుకంటే, దేవుని యొక్క ప్రణాళిక ఉద్దేశముల విషయంలో పాత నిబంధన విశ్వాస వీరులు వృథాగా మరణించలేదు. “వీరు మనము లేకుండా సంపూర్ణులు కాలేదు” అని 40వ వచనం చెప్తుంది. ఇది వారి రక్షణ గురించి చెప్పడంలేదు గాని, వారు ఆరంభించిన దానిని *ముగించడం* గురించి చెప్తుంది. ఈ వాక్యభాగంలో “సంపూర్ణులు” అనేది *ముగించబడిన దానిని* గూర్చినది.

తరువాత అధ్యాయం ప్రారంభమును చూడండి. ఇక్కడ జీవితం పరుగుపందెముతో పోల్చబడింది. ఇది ఒక రిలే పరుగుపందెం వంటిది. హెబ్రీయులకు 11 పరుగు పందెమును ప్రారంభిస్తుంది. ఇప్పుడు విశ్వాస జ్యోతి మనకు అందించబడింది. దీన్ని మనం వదిలేయ కూడదు!

---

సూచనలు

[1]హెబ్రీయులకు 11లో ఇద్దరు స్త్రీలు మాత్రమే పేర్కొనబడ్డారు. [2]పాత నిబంధన విశ్వాస వీరులలో ఆ “కొందరి” గురించి ఆలోచించుకుని మీ విద్యార్థులను అడగండి.